# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

**మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్ కౌడె మహేష్ కురుమ**

**మేడ్చల్** మున్సిపాలిటీలోని రాజీవ్‌గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపాలిటీ,మేడ్చల్ పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించి దేశ ప్రజల గుండెల్లో చిరకాలంగా నిలిచిన ఘనత మహనీయుడు రాజీవ్ గాంధీ కే సొంతమని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్



మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ ప్రధాన కార్యదర్శి మామిండ్ల రాహుల్ యాదవ్,మేడ్చల్ జిల్లా ఓబిసి సెల్



అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్,వరదా రెడ్డి,కనకాల శివ కుమార్(బిపిటి రాజు),చీర్ల రమేష్ కురుమ,సద్ది సుదర్శన్ రెడ్డి,దుర్గం వెంకటేష్ ముదిరాజ్,కాలేరు శ్రీకాంత్ వంజరి,టైలర్ రాజు గౌడ్,నాగేష్,వేముల రంజిత్ రెడ్డి,ఆశిష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలో తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు 4వ ర్యాంకు





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవలు అందించడం తో తూప్రాన్ పోలీస్ స్టేషన్ 4 వ స్థానం లో నిలిచింది. ఇందుకు గాను బుధవారం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన పోలీస్ స్టేషన్ లలో మెదక్ జిల్లా నుండి రెండు పోలీస్ స్టేషన్ లు నర్సాపూర్ మొదటి స్థానం లో నిలవగా ,తూప్రాన్ పోలీస్ స్టేషన్ 4వ స్థానం లో నిలించింది. డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ధ్రువ పత్రాన్ని ఎస్ఐ శివానందం అందుకు న్నారు. అదే విదంగా పోక్సో కేసులో తక్కువ సమయంలో ఛార్జ్ షిట్ లు పూర్తి చేసినందున డిఎస్పి వెంకట్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం లో నిలిచి అదనపు డీజీపీ అనిల్ కుమార్ చేతుల మీదుగా ధ్రువ పత్రాన్ని అందుకున్నారు.

# సంగారెడ్డి: అక్రమ నిర్మాణాలను పరిశీలించిన అధికారులు

**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలపై గడ్డపోతారం మున్సిపల్ వాసులు ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కు ఫిర్యాదు చేశారు. మంగళవారం స్పందించిన రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్ ఆదేశాల మేరకు. ఆర్ ఐ జయప్రకాశ్ నారాయణ మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్ సర్వేనెంబర్ 27లోని తెలంగాణ కాలనీ, సర్వే నంబర్ 10లో చేపడుతున్న అక్రమ



నిర్మాణాలను పరిశీలించారు.

## గడ్డపోతారంలో ఉపాధ్యాయులకు 5 రోజుల శిక్షణ

**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** గడ్డపోతారం మున్సిపాలిటీ చెట్లపోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యా యులకు 5 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మండల ఇన్ చార్జి ఎంఈవో కుమారస్వామి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శిక్షణలో అందించే అంశాలను ఉపాధ్యాయులు నెమ్మదిగా నేర్చుకొని విద్యార్థులకు స్పష్టంగా బోధించాల్సిన అవసరం ఉందన్నారు. నూతన విధానాల ద్వార




విద్యాప్రమాణాలు మరింత మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు.

# ఎంఎంటిఎస్ రైళ్ల పెంపూ, మౌలాలి రైల్వే స్టేషన్ నూ అభివృద్ధి పర్చండి



**నిత్యం ప్రజా సమస్యాలపై పోరాటం..ఎన్విఎస్ఎస్ ప్రభాకర్.**

**వాస్తవ తెలంగాణ న్యూస్ కాప్రా మండల్..** మేడ్చల్ జిల్లా కాప్రా మండల్ ఢిల్లీలో వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌవాన్,మరియు రైల్వే శాఖ రాష్ట్ర మంత్రి వి సోమన్నను తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కలిసి తెలంగాణలో రైతులు పడుతున్న అవస్థలకు మౌలాలి స్టేషన్ను అభివృద్ధి చేయాలని, హైదరాబాద్లో ఎంఎంటీఎస్ రైళ్ల సంఖ్యను పెంచాలని కోరుతూ ఎన్ వి ఎస్ఎస్ ప్రభకర్ ఆయా మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు.

# పదవీ బాధ్యతలు చేపట్టిన జిన్నారం నూతన తహశీల్దార్ గా దేవదాసు

**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లాలోని 6 తహశీల్దార్ లు బదిలీ అయ్యారు. జిన్నారం నూతన తహశీల్దార్ గా ఎం. దేవదాసు పదవి బాధ్యతలను స్వీకరించారు. బుధవారం సాయంత్రం తహశీల్దార్ బాధ్యతలు చేపట్టిన అధికారికి సిబ్బంది స్వాగతం పలికారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇక్కడ తహశీల్దార్ గా విధులు నిర్వహించిన బిక్షపతి హైదరాబాద్ కు బదిలీపై వెళ్లారు.



# ముఖంపై మూత్ర విసర్జన చేసి, వైరస్ ఇంజెక్ట్ చేసి రేప్ చేశాడు.. కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యేపై మహిళ ఆరోపణ

**బెంగళూరు:** కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే మునిరత్నపై ఒక మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన ముఖంపై మూత్ర విసర్జన చేసి, వైరస్‌ను ఇంజెక్ట్ చేయడంతోపాటు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపించింది. దీంతో బీజేపీ ఎమ్మెల్యేతోపాటు ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. 40 ఏళ్ల బీజేపీ మహిళా కార్యకర్త బుధవారం బెంగళూరు యశ్వంత్‌పూర్ సమీపంలోని ఆర్ఎంసీ యార్డ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. 2023 జూన్ 11న మత్తికెరెలోని బీజేపీ ఎమ్మెల్యే మునిరత్న కార్యాలయంలో తనపై లైంగిక దాడి జరిగిందని ఆరోపించింది. ఎమ్మెల్యే ఆదేశాలతో తనపై తప్పుగా మోపిన క్రిమినల్



కేసులను కొట్టివేసేందుకు సహాయం చేస్తామని నమ్మించిన ఎమ్మెల్యే అనుచరులు తనను అక్కడకు తీసుకెళ్లారని ఆమె తెలిపింది. కాగా, బీజేపీ ఎమ్మెల్యే ఆఫీసులోకి ప్రవేశించిన తర్వాత మునిరత్న, ఇద్దరు అనుచరులు తన బట్టలు విప్పారని, తన కొడుకును చంపేస్తామని బెదిరించారని, తనపై అత్యాచారం చేయమని ఇద్దరిని ఆదేశించాడని ఆమె ఆరోపించింది. ఈ సందర్భంగా ఆ ఎమ్మెల్యే తన ముఖంపై మూత్ర విసర్జన చేశాడని తెలిపింది. ఆ తర్వాత గుర్తు తెలియని వ్యక్తి ఆ గదిలోకి వచ్చి మునిరత్నకు ఒక తెల్లటి పెట్టె ఇచ్చాడని, దాని నుంచి సిరంజి తీసి తనకు ఇంజెక్ట్ చేశాడని ఫిర్యాదులో పేర్కొంది. మరోవైపు ఈ ఏడాది జనవరిలో తాను ఆసుపత్రి పాలయ్యానని ఆ మహిళ తెలిపింది. లైంగిక దాడి సమయంలో చేసిన ఇంజెక్షన్ వల్ల నయం కాని వైరస్ తన శరీరంలో ఉన్నట్లుగా నిర్ధారణ అయ్యిందని చెప్పింది. మే 19న మాత్రలు మింగి ఆత్మహత్యకు ప్రయత్నించానని, ఆ తర్వాత పోలీసులను ఆశ్రయించాలని నిర్ణయించుకున్నట్లు ఫిర్యాదులో తెలిపింది. కాగా, బీజేపీ కార్యకలాపాల్లో పాల్గొన్నందుకు ఎమ్మెల్యే మునిరత్న తనపై ద్వేషం పెంచుకున్నాడని ఆ మహిళ ఆరోపించింది. పీన్యా, ఆర్ఎంసీ యార్డ్ పోలీస్ స్టేషన్లలో తనపై తప్పుడు ఫిర్యాదులు చేయించాడని ఫిర్యాదులో ఆమె పేర్కొంది. దీంతో బీజేపీ ఎమ్మెల్యే మునిరత్న, అతడి అనుచరులపై సామూహిక లైంగికదాడితోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు



**వాస్తవ తెలంగాణ కాప్రా మండల్ న్యూస్** /మేడ్చల్ జిల్లా కాప్రా మండల్.. నాచారం లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నాచారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమం లో టీపీసీసీ డెలిగేట్ ఎండి తోఫిక్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి ,క్రిష్ణా రెడ్డి, రఘుపతి రెడ్డి, రామ్ రెడ్డి, ఎం. శ్రీనివాస్ రెడ్డి, ,చిలుకనగర్ మాజీ అధ్యక్షులు బాలరాజు, రామక్రిష్ణ, అజీమ్, సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్



అధ్యక్షులు నరేష్, ఫిరోజ్, ఈసుప్, ప్రవీణ్, ఈజామ్, మహిళా అధ్యక్షురాలు ఉమ, షినాజ్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి నిజాం, క్రుపాకర్, కాపి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలో ఈపీఎఫ్‌ఓలో కొత్తగా సభ్యులుగా చేరిన 4.5లక్షల మంది




ఈ ఏడాది మార్చిలో ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కొత్తగా 14.58 లక్షల మంది సభ్యులుగా చేరారు. ఈ సంఖ్య గత సంవత్సరం కంటే 1.15 శాతం ఎక్కువ. మార్చి నెలలోనే దాదాపు 7.54 లక్షల మంది ఈపీఎఫ్‌లో తొలిసారిగా పేరు నమోదు చేసుకున్నారు. ఇది ఫిబ్రవరి కంటే 2.03 శాతం ఎక్కువ. అదే సమయంలో మార్చి 2024తో పోలిస్తే వార్షిక వృద్ధి 0.98 శాతంగా నమోదైంది. కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ బుధవారం ఈపీఎఫ్‌లో సభ్యుల నమోదు పెరుగుతోందని తెలిపింది. ఇది ఉపాధి అవకాశాల పెరుగుదల, ఉద్యోగి ప్రయోజనాల గురించి పెరుగుతున్న అవగాహనను ప్రతిబింబిస్తుందని పేర్కొంది. 18-25 సంవత్సరాల మధ్య వయస్కులు 4.45లక్షల మంది కొత్తగా సభ్యులుగా చేరారు. 2025 మార్చిలో చేరిన మొత్తం కొత్త సభ్యుల్లో 58.94 శాతం కాగా.. ఫిబ్రవరితో పోలిస్తే మార్చిలో ఈ వయసు కేటగిరిలో కొత్త సభ్యుల సంఖ్య 4.21 శాతం పెరిగింది. అదే సమయంలో 2024 మార్చితో పోలిస్తే 4.73 శాతం వృద్ధి నమోదైంది. 18-25 ఏళ్ల వయసు వారిలో నికర జీతం మార్చిలో దాదాపు 6.68 లక్షలు పెరిగింది. గతేడాది మార్చితో పోలిస్తే 6.49 శాతం ఎక్కువ అని మంత్రిత్వశాఖ వివరించింది. ఈ ఏడాది మార్చిలో ముందుగా వెళ్లిపోయిన దాదాపు 13.23లక్షల మంది సభ్యులుగా మళ్లీ ఈపీఎఫ్‌లో చేరారు. ఈ సంఖ్య ఈ ఏడాది ఫిబ్రవరి కంటే 0.39 శాతం ఎక్కువ. అదే సమయంలో మార్చి 2024తో పోలిస్తే వార్షిక పెరుగుదల 12.17 శాతంగా ఉంది. ఈ ఏడాది మార్చిలో దాదాపు 2.08 లక్షల మంది మహిళలు కొత్తగా సభ్యులుగా చేరారు. ఇది ఫిబ్రవరిలో కంటే 0.18 శాతం ఎక్కువ. మార్చి 2025లో మహిళల నికర జీతం దాదాపు 2.92 లక్షలు పెరిగింది. ఈ ఏడాది మార్చిలో ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కొత్తగా 14.58 లక్షల మంది సభ్యులుగా చేరారు. ఈ సంఖ్య గత సంవత్సరం కంటే 1.15 శాతం ఎక్కువ. మార్చి నెలలోనే దాదాపు 7.54 లక్షల మంది ఈపీఎఫ్‌లో తొలిసారిగా పేరు నమోదు చేసుకున్నారు. ఇది గత సంవత్సరం కంటే 0.78 శాతం ఎక్కువ. మహిళా సభ్యుల భాగస్వామ్యం పెరగడం మరింత సమ్మిళితమైన, వైవిధ్యమైన శ్రామిక శక్తి వైపు ప్రయాణిస్తున్నామనేదానికి సంకేతమని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# జున్ను స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం : మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**సూర్యాపేట టౌన్, మే 21 :** కామ్రేడ్ జలగం జనార్ధన్ (జున్ను) స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయనున్నట్లు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య తెలిపారు. జున్ను నాల్గొవ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ఖమ్మం రోడ్డు చంద్ర పుల్లారెడ్డి నగర్‌లో ఆయన విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. కామ్రేడ్ జున్ను ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విప్లవ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎంఎల్), మోదీ ఫాసిస్ట్ విధానాలతో ప్రశ్నించే ప్రతి ఒక్కరిని చిత్రహింసలకు గురిచేస్తూ ఎన్‌కౌంటర్లు చేస్తూ రాజ్య హింసను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే మావోయిస్టులను, వారితో పాటు అమాయక గిరిజనులను పిట్టల్లా కాల్చి చంపుతున్నారన్నారు. శాంతి చర్చలు చేద్దామని మేధావులు, అన్ని రాజకీయ వర్గాలు ముందుకు వచ్చినా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన ఆటవిక న్యాయాన్ని కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. ఈ క్రమంలోనే నేడు మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావుతో పాటు 27 మందిని నక్సల్స్ పేరుతో దారుణంగా కాల్చి చంపారన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఎన్‌కౌంటర్లు ఆపి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోకినపల్లి వెంకటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగన్న, గొడ్డలి నరసన్న, వాసా పల్లయ్య, పీఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సూరం రేణుక, ఉపాధ్యక్షురాలు సంతోషి, జిల్లా నాయకులు ఐతరాజు పద్మ, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, వీరబాబు, కట్టా రమేశ్, గొడ్డలి లింగన్న పాల్గొన్నారు. జున్ను స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం : మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

# డ్రైనేజీ , మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టండి.



**వాటర్ వర్క్స్ ఎండిని కోరిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, చెర్లపల్లి,కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి,స్వర్ణరాజ్ శివమణి**

**వాస్తవ తెలంగాణ న్యూస్ కాప్రా మండల్.** మేడ్చల్ జిల్లా కాప్రా మండల్ ఉప్పల్ నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో మంచినీటి సమస్య రాకుండా కావాల్సిన ముందస్తు చర్యలను సైతం చేపట్టాలన్నారు. పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గం లోని కార్పొరేటర్ లతో కలిసి వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలను వివరించారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఉప్పల్, కాప్రా సర్కిళ్ల పరిధిలోని కాలనీలలో డ్రైనేజీ సమస్య ఇటీవల తీవ్రమైనదని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు డ్రైన్లను క్లీన్ చేయాలని కోరారు. సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టాల న్నారు. కార్యక్రమంలో ఎల్ బి నగర్ ,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు మధుయాష్కి గారు,వజ్రేష్ యాదవ్,జి హెచ్ ఎం సి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

